



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఆగస్టు 12, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ఏపీలో లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్.. సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

**మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశం**

**కుప్పం, అమరావతి సహా నాలుగు కొత్త విమానాశ్రయాల పనులు ప్రారంభించాలని సూచన**

**పోర్టులను రాష్ట్రానికి ఆర్థిక వనరులుగా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ**

**మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా హార్బర్ల అప్‌గ్రేడ్‌పై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం**

ఏపీ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని కీలకమైన పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల మొదటి దశ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా ఈ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, వాటిని రాష్ట్రానికి ఆర్థిక వ నరులుగా మార్చాలని ఆయన సూచించారు. సోమవారం ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో చంద్రబాబు ఈ మేరకు

(మిగతా 2వ పేజీలో)

# 'ఇండియా' కూటమి ఎంపీల నిరసన

**పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయానికి బయలుదేరిన విపక్ష నేతలు**

**ర్యాలీకి అనుమతి లేదంటూ మధ్యలోనే అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు**



న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)తోపాటు దేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితాల్లో అక్రమాలు, ఓట్ల చోరీ, గత లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్‌పై విపక్ష 'ఇండియా' కూటమి పోరుబాట పట్టింది. ఓట్ల చోరీని వెంటనే ఆపాలని, 'ఒక్కరికి ఒక ఓటు' అనే విధానాన్ని పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ప్రతిపక్ష ఎంపీలు సోమవారం దేశ రాజధానిలో ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. తెల్లటోపీలు ధరించి పార్లమెంట్ మకరద్వారం నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయలుదేరిన 'ఇండియా' కూటమి ఎంపీలను పోలీసులు మధ్యలోనే అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ర్యాలీకి అనుమతి లేదంటూ పీటీఐ భవనం ఎదుట పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను పక్కకు తొలగించేందుకు ఎంపీలు ప్రయత్నించారు. కేవలం 30 మందిని అనుమతిస్తామని పోలీసులు చెప్పగా, ఎంపీలు అంగీకరించలేదు. ఎన్నికల సంఘానికి విజ్ఞాపన పత్రం అందజేయడానికి శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న తమను అడ్డుకోవడం ఏమిటని మండిపడ్డారు. కొందరు రోడ్డుపై బైఠాయించి, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా బిగ్గరగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని హత్య చయడం ఆపాలన్నారు. మహిళా ఎంపీలు మహువా మొయిత్రా, సాగరికా ఘోష్, సుస్మితా దేవ్, సంజనా జాతవ్, జోతిమణితోపాటు సమాజ్‌వాదీ పార్టీ సభ్యుడు అఖిలేష్ యాదవ్ బారికేడ్లపైకి ఎక్కారు. ఎన్నికల సంఘం తీరుపై నిప్పులు

(మిగతా 2వ పేజీలో)

### రాజకీయ పోరాటం కాదు: రాహుల్

ఇది రాజకీయ పోరాటం కాదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తేల్చిచెప్పారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే పోరాటం ప్రారంభించామని స్పష్టంచేశారు. నిరసన ర్యాలీ సందర్భంగా ఆయన మాట్లాడారు. చట్ట ప్రకారం ఒక్కరికి ఒక ఓటు మాత్రమే ఉండాలన్నారు. అక్రమాలు, అవకతవకలకు తావులేని స్వచ్ఛమైన, స్పష్టమైన ఓటర్ల జాబితా కోసం ఉద్యమిస్తున్నామని ఉద్ఘాటించారు. ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాల గురించి ప్రజలందరికీ తెలుసని చెప్పారు. ఎన్నికల సంఘం దీనిపై స్పందించడం లేదని నిలదీశారు. గత ఎన్నికల్లో దేశమంతటా జరిగిన రిగ్గింగ్‌పై త్వరలో బాంబు పేలుస్తానని రాహుల్ మరోసారి వెల్లడించారు. ఎన్నికల సంఘం కోరుతున్నట్లుగా సంతకం చేసిన అఫిడవిట్ సమర్పించే ప్రసక్తే లేదన్నారు. ఎన్నికల సంఘం వెబ్‌సైట్ నుంచి తీసుకున్న సమాచారాన్ని విశ్లేంచి, ఓట్ల చోరీని బయటపెట్టానని, ఇంతకంటే సాక్ష్యాధారాలు ఇంకేం కావాలని ప్రశ్నించారు. అది తాను సృష్టించిన డేటా కాదని స్పష్టంచేశారు.



### మేం చేసిన అప్పులు 3.5లక్షల కోట్లే

ఎన్నికల సమయంలో రూ.8లక్షల కోట్లు అంటూ గాయిగాయి చేసిన కాంగ్రెస్

నాయకులు రేవంత్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు అవాస్తవాలని పార్లమెంట్

సాక్షిగా బయటపడింది చేసిన అప్పులతో ఆస్తులు సృష్టించాం అప్పులు

3.5లక్షల కోట్లయితే ఆస్తులను 4.15లక్షల కోట్లకు చేర్చాం అప్పులు

చేయడంలో కాంగ్రెస్ దూకుడు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైర్

## నామినేటెడ్ పదవులకు ఎంపిక చేసే విషయంలో సమతుల్యత

**ఎన్నికలకు ముందు పదవులు ఇస్తే ఉత్సాహంగా పని చేస్తారు**

జిల్లాల వారీగా ఆశావహుల జాబితా

పదవుల పంపిణీలో బిసిలు, మహిళలకు పెద్దపీట

ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికీ పదవులు

16,17 తేదీల్లో పిసిసి కార్యవర్గం, పిఎసి సంయుక్త భేటీ

బిసి రిజర్వేషన్ల పెంపుపై భవిష్యత్ కార్యాచరణ

ఖరారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏకగ్రీవంగా

అభ్యర్థి ఎంపిక సిఎం రేవంత్, పిసిసి చీఫ్

మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీలో కీలక నిర్ణయాలు

మలి విడత జనహిత పాదయాత్రలో

పాల్గొనాలని సిఎంకు పిసిసి సారథి ఆహ్వానం



హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ క మిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయించారు. సోమవారం మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వె ళ్ళారు. ఈ సందర్భంగా వారిరువురూ సుమా రు గంటన్నర పాటు వివిధ అంశాలపై

(మిగతా 2వ పేజీలో)



### సివిల్స్ అభ్యర్థులకు ఎంతైనా సహకరిస్తాం

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**సింగరేణి తోడ్పాటుతో 178 మంది సివిల్స్ అభ్యర్థులకు రూ. లక్ష చొప్పున చెక్కుల అందజేత**




### సినీకార్మికుల సమస్యలపై కమిటీ

అన్నిపక్షాలతో చర్చలు జరిపి పరిష్కారాల అన్వేషణ

షూటింగ్‌లు బంద్ చేసి ఆందోళనలుచేయడం సరికాదు

ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులతో మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి



### పాత పద్ధతిలోనే పది పరీక్షలు



### సీఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

గరిడేపల్లి పీఎస్‌లో కేసు కొట్టివేత

# నామినేటెడ్ పదవులకు ఎంపిక చేసే విషయంలో సమతుల్యత



చర్చించారు. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో వారు ప్రధానంగా చర్చించారని తెలిసింది. ఎన్నికలకు ముందు పదవుల భర్తీ చేసినట్లయితే పార్టీ నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపు అవుతుందని వారు భావించారు. జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు, పా ర్లమెంటు ఇన్‌ఛార్జిల నివేదికలతో పాటు ఆశావాహుల జాబితాలను పరిశీలించి అర్హులైన వా రికి పదవులు ఇచ్చేందుకు జాబితాలు రూపొందించాలని నిర్ణయిచారు. నామినేటెడ్ పదవులకు ఎంపిక చేసే విషయంలో సమతుల్యత పాటించాలని వారు భావించారు. ఇందులో బిసిలకు, మహిళలకు అధికంగా ప్రాధాన్యతనివ్వాలని నిర్ణయించారు. నియమాకాల విషయంలో పార్టీలో విభేదాలు తలెత్తకుండా జిల్లాల ముఖ్యులతో చర్చించాలని వారు భావించినట్లు సమాచారం. మొదటి విడత ఇచ్చిన నామినేటెడ్ పదవుల్లో ఉన్న చైర్మన్లు, ఇతర డైరెక్టర్లు ఎటువంటి వివాదాల జోలికి వెళ్ళకుండా పని చేస్తున్నారని వారు అభిప్రాయపడ్డారు. మలి విడత పదవుల భర్తీలోనూ పార్టీనే నమ్ముకుని అకుంఠిత దీక్షతో పార్టీనే నమ్ముకుని పని చేస్తున్న నాయకులకు పదవులను ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారి చర్చల సందర్భంగా ప్రస్తావన వచ్చినట్లు సమాచారం. వివిధ కారణాలతో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిలో సీనియర్లకూ కొన్ని పదవులు ఇచ్చి గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని వారు భావించారని తెలిసింది.

**పిఎసిలో బిసి రిజర్వేషన్లపై చర్చిద్దాం..**

ఇదిలాఉండగా ఈ నెల 16 లేదా 17న పిసిసి కార్యవర్గం, పార్టీ రాజకీయ వ్యవహారాల (పిఎసి) కమిటీ సంయుక్త సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. బిసి రిజర్వేషన్ల కోసం తాము చేసిన ప్రయత్నాలన్నింటినీ వివరిస్తూ, భవిష్యత్తులో ఏ విధంగా ముందుకు వెళ్ళాలన్న అంశాలపై పిఏసి సభ్యులతో చర్చించాలని నిర్ణయించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే విషయంపైనా ఈ సమావేశంలో చర్చించాలని వారు నిర్ణయించారు.

**జనహితతో ప్రజలకు చేరువ**

గత నెల 31న చేపట్టిన మొదటి విడత జనహిత పాదయాత్ర చాలా విజయవంతమైందని, ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఓపిగ్గా పాదాయత్రలో పాల్గొన్నారని మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రికి వివరించారు. ఇంకా పార్టీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా పార్టీ కమిటీలు, ఇతర ముఖ్య నాయకులూ పెద్ద సంఖ్యలో హాజరయ్యారని ఆయన వివరించారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఇతర సమస్యల గురించి వెంటనే సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళుతున్నట్లు కూడా ఆయన చెప్పారు. ఈ నెల 23 నుంచి మలి విడత పాదయాత్ర చేపట్టాలనుకుంటున్నామని, ఇందులో మీరు కూడా పాల్గొంటే బాగుంటుంది కాబట్టి వీలు చూసుకుని పాల్గొనాలని ఆయన ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..**

ఇదిలాఉండగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థి విషయంలోనూ వారు చర్చించారని తెలిసింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు పలువురు నేతలు పోటీ పడుతున్నందున, ఏకాభిప్రాయం ద్వారానే అభ్యర్థి ఎంపిక జరగాలని రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ నిర్ణయించినట్లు సమాచారం.

**అగ్రనేతల అరెస్టు అప్రజాస్వామికం : మహేశ్‌కుమార్**

ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఓట్ల చోరీపై పూర్తి ఆధారాలతో దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడితే రాహుల్‌తో సహా ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను, ఏఐసిసి నాయకురాలు ప్రియాంక గాంధీని, ఇండియా కూటమి ఎంపిలను పోలీసులు అరెస్టు చేయడం అక్రమం, అప్రజాస్వామికం అని పిసిసి అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఓట్ల చోరీపై ఎన్నికల సంఘాన్ని కలిసి ఆధారాలు అందజేయాలని బయలుదేరిన తమ పార్టీ నాయకులను, ఎంపీలను అరెస్టు చేశారని ఆయన సోమవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఓట్ల గల్లంతు, ఓట్ల చోరీపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సిఇసిని డిమాండ్ చేశారు.

# 'ఇండియా' కూటమి ఎంపీల నిరసన

చెరిగారు. నినాదాలతో హోరెత్తించారు. ఈ గందరగోళం మధ్య మహిళా ఎంపీలు మహువా మొయిత్రా, మితాలీ బేగ్ స్పృహ తప్పిపడిపోగా, రాహుల్ గాంధీ వారికి సపర్యలు చేశారు. తర్వాత పోలీసులు నిరసనకారులను బస్సుల్లోకి ఎక్కించి, పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. రెండు గంటల తర్వాత వారందరినీ విడుదల చేశారు.

**బీజేపీ కుట్రలను అడ్డుకుంటాం: ఖర్గే**

ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతూనే ఉంటామని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే స్పష్టంచేశారు. ఓట్ల చోరీని అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ఎస్ఐఆర్ పేరిట ఓటర్ల జాబితాలను తారుమారు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ కుట్రలను కచ్చితంగా అడ్డుకుంటామని అన్నారు. ఈ మేరకు ఖర్గే 'ఎక్స్'లో పోస్టుచేశారు. దేశంలో బీజేపీ నిరంకుశత్వం చెల్లదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. సాక్షాత్తూ పార్లమెంట్ ఎదుటే ప్రజాస్వామ్యంపై దాడి జరిగిందని, ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ధ్వజమెత్తారు. ప్రతిపక్ష ఎంపీలను అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. తమ డిమాండ్లపై ఎన్నికల సంఘానికి వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్తుండగా అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల సంఘం దొంగతనం చేసే సంఘంగా మారొద్దని జైరాం రామేశ్ హితవు పలికారు. నిరసన ర్యాలీలో శరద్ పవార్(ఎన్సీపీ%-%ఎస్పీ), టి.ఆర్.బాలు (డీఎంకే), సంజయ్ రౌత్(శివసేన%-%ఉద్ధవ్), డెరెక్ ఓబ్రెయిన్(టీఎంసీ)తోపాటు ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యుడు సంజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, నిరసన ర్యాలీ కోసం ఎవరూ అనుమతి తీసుకోలేదని ఢిల్లీ పోలీసులు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల సంఘం ఆఫీసు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**బారికేడ్ దాటేసిన అఖిలేశ్**

నిరసన ర్యాలీలో తమను అడ్డుకున్న పోలీసులపై సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బారికేడ్లను తోసుకొని ముందుకెళ్లేందుకు ప్రయత్నించారు. బారికేడ్ ఎక్కి అవతలికి దూకేశారు. పోలీసులు వెంటనే అప్రమత్తమై ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

**ప్రజా ఉద్యమంలా మారింది: రాహుల్**

న్యూఢిల్లీ: 'ఓట్ చోరీ'కి వ్యతిరేకంగా చేపట్టిన ప్రచారం ఉధృతమై ప్రజా ఉద్యమంలా మారిందని రాహుల్ గాంధీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. పోర్టల్ ప్రారంభించినప్పటి నుంచి మద్దతుగా 15 లక్షల సర్టిఫికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని, 10 లక్షల వరకు మిస్డ్ కాల్స్ వచ్చాయన్నారు.

# సినీకార్మికుల సమస్యలపై కమిటీ

**అన్నిపక్షాలతో చర్చలు జరిపి పరిష్కారాల అన్వేషణ**

**షూటింగ్‌లు బంద్ చేసి ఆందోళనలుచేయడం సరికాదు**

**ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులతో మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి**

హైదరాబాద్: సినీ కార్మికులు షూటింగ్‌లను మొత్తంగా బంద్ చేసి ఆందోళన చేయడం కరెక్ట్ కాదని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. పని చేస్తూనే డిమాండ్ల సా ధన కోసం పోరాటం చేయాలని ఆయన సూచించారు. సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా కోమటిరెడ్డి భరోసా ఇచ్చారు. సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు సోమవారం సమావేశం అయ్యారు. రా ష్ట్రంలో సినీ కార్మికుల సమ్మె కారణంగా షూటింగ్‌లు ని లిపివేశామని ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు మంత్రితో పే ర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కోమటిరెడ్డి కీలక సూచనలు చేశారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి వి విధ సంఘాల సభ్యులను కోరారు. నిర్మాతలు, ఫెడరేష న్ సభ్యులు ఇరువైపులా పట్టు విడుపు వీడాలని, చర్చలతోనే ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుందని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. తమ ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉంటుందని, కార్మికులు చిన్న నిర్మాతల వైపు కూడా ఆలోచన చేయాలని, హైదరాబాద్‌ను ఫిల్మ్ హబ్ గా తీర్చిదిద్దబోతున్నామని అందుకు అందరి సహకారం అవసరమని మంత్రి కోమటిరెడ్డి సూచించారు.

**కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీ**

సినిమా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఒక కమిటీ ఏర్పాటు చేయనున్నామని, ఈ కమిటీ అన్ని పక్షాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు. బుధవారం నుంచి షూటింగ్స్ పునఃప్రారంభమవుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా, వినోద రంగంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో అందమైన ప్రదేశాలు ఉండటంతో అవి ఉత్తమ సినిమా షూటింగ్ లొకేషన్‌లుగా ఉపయోగించ వచ్చని ఆయన చెప్పారు. ఇది స్థానిక ప్రజలకు ఆదాయాన్ని కల్పించడమే కాకుండా ఉపాధి అవకాశాలు కూడా పెంచుతుందన్నారు. సినిమా కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉందని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. అదే సమయంలో సిని పరిశ్రమలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందని మంత్రి తెలిపారు. అయితే సమ్మెకు వెళ్లడం సరైన మార్గం కాదని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద సినిమా కార్మికులకు ఇళ్లు ఇవ్వాలని, అలాగే మౌలిక సదుపాయాలు కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలన్న లక్ష్యంతో సానుకూలంగా ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వారితో చెప్పారు.

**అన్ని పక్షాల మధ్య ఐక్యత అవసరం: ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు**

ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ అన్ని పక్షాల మధ్య ఐక్యత అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా హైదరాబాద్‌ను గ్లోబల్ ఫిలిం హబ్‌గా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ చర్యలను బలపరిచేలా అందరూ కలసి పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, వేతనాల పెంపుపై నిర్మాతలు, కార్మిక సంఘాల మధ్య జరిగిన చర్చలు కొలిక్కి రాకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. నిర్మాతలు మూడు కేటగిరీలుగా కార్మికుల వేతనాలను పెంచుతామని ప్రతిపాదించారు. అయితే, ఈ ప్రతిపాదనపై కార్మిక సంఘాలు సంతృప్తి చెందలేదు. నిర్మాతల నిర్ణయం తమకు ఆమోదయోగ్యం కాదని తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రంగంలోకి దిగి సమస్యకు పరిష్కారం లభించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, వివిధ సినిమా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మేం చేసిన అప్పులు 3.5లక్షల కోట్లే

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫైర్**

హైదరాబాద్ : కెసిఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందని గాయి గాయి చేసిన రేవంత్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నా రు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఆరోపిస్తున్నట్టుగా త మ హయాంలో రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్లు కాదని, కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే అన్న నిజాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే ఒప్పుకుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చే సిన అప్పుల విషయంలో రేవంత్ అండ్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్దాలన్న సంగతి పార్లమెంట్‌లో సోమవారం నిరూపించబడిందని చెప్పా రు. గత ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వా న్ని అప్రతి ష్టపాలు చేయడానికి రూ.8 లక్షల కోట్ల అప్పులంటూ నిరాధార ప్రచారానికి దిగిన రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. తాము అధికారం నుంచి దిగిపోయిన తరువాత అంటే 2024 మార్చి 31 నాటికి రాష్ట్ర అప్పు రూ. 3,50, 520.39 కోట్లు మాత్రమే అని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అనవసరంగా అప్పులు చేయలేదని కెటిఆర్ తెలిపారు. సంక్షేమ పథకాలకే కాకుండా, భవిష్యత్ తరాలకు ఉప యోగపడే ఆస్తుల సృష్టి కోసమే తెచ్చిన అప్పులను ఉపయోగించిందన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆ నిధులను ఖర్చు చేసిందని చెప్పారు. కెసిఆర్ నే తృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ, సమర్థతతోనే రాష్ట్రం వేగంగా పురోగమిం చిందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలివిగా ఆర్థిక నిర్వహణ చేసిన సంగతి కేంద్రం ఇచ్చిన నివేదికతో తెలుస్తుందని కెటిఆర్ చెప్పారు. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి తెలం గాణ అప్పులు 3,50,520.39 కోట్లు అయితే, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల విలువ 4,15,099.69 కోట్లుగా ఉందని వివరించారు. అంటే, అప్పుల కంటే ఆస్తుల విలువ 64,579 కోట్లు ఎక్కువగా ఉందని తెలిపారు. గత ఆరు ఆర్థిక సంవత్సరాలుగా (2018 -19 నుండి 2023 %24 వరకు) ప్రతి ఏటా తెలంగాణ అప్పుల కంటే ఆస్తుల విలువ 50 వేల కోట్లకు పైగా పెరిగిందని, బిఆర్ఎస్ ప్రభుత్వ సమర్థతకు ఈ గణాంకాలే నిదర్శనమని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేస్తుందని ఆరోపించిన రేవంత్ ్డి, తాను ముఖ్యమంత్రి అయిన క్షణం నుంచే అప్పులు చేస్తున్నారని కెటిఆర్ ఆరోపించారు. 2023 డిసెంబర్ నుంచి అంటే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ మార్గాల ద్వారా రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువ అప్పులు చేసినట్లు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అంగీకరించిన విషయాన్ని గుర్తుచేశారు. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టకుండానే, హామీ ఇచ్చిన ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలుచేయకుండానే రేవంత్ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పు ఎందుకు చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వ అనాలోచిత, అస్తవ్యస్త ఆర్థిక నిర్వహణతో తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి కుపోతుందని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కేంద్రం ఇచ్చిన గణాంకాలపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.నిజాలు తెలుసుకుని, నిరాధారమైన ఆరోపణలు మానుకుని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పారదర్శకత లేని ఆర్థిక విధానాలను అవలంబిస్తూ, అప్పులను ప్రజల మీద మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా తమ పరిపాలన గురించి సమీక్షించుకోవాలని అన్నారు.

## ఏపీలో లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్.. సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో రవాణా, సరఫరా వ్యవస్థలను మరింత పటిష్ఠం చేసేందుకు ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పోర్టులు, విమానాశ్రయాలు, రహదారులను అనుసంధానిస్తూ సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. దీని ద్వారా లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించి, ఎగుమతి సామర్థ్యాన్ని పెంచవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పోర్టులు, పారిశ్రామిక ప్రాంతాలకు అనుసంధానం మెరుగుపరిచేందుకు, ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా పీపీపీ పద్ధతిలో రహదారుల విస్తరణ చేపట్టాలని అధికారులకు తెలిపారు. స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా, కొన్ని ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా అప్‌గ్రేడ్ చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం కోరారు. మచిలీపట్నం, రామాయపట్నం, మూలపేట, కాకినాడ గేట్‌వే పోర్టులతో పాటు, జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల తొలి దశ పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## పాత పద్ధతిలోనే పది పరీక్షలు

హైదరాబాద్ : రాష్ట్రంలో పాత పద్ధతిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం కొనసాగించాలని నిర్ణయించింది. పదో తరగతి పరీక్ష ల్లో 80 శాతం ఎక్స్‌టర్నల్ మార్కులు, 20 శాతం ఇంటర్నల్ మార్కులు కేటాయించనున్నట్లు విద్యాశాఖ పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులు ఉన్నాయా.. లేవా..? అనే అంశం పై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతున్న విషయం తె లిసిందే. రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ నిర్ణ యం కోసం ఎదురుచూశారు. ఇంటర్నల్ మార్కులను తొలగిస్తూ గత ఏడాది ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి, ఆ తర్వాత సవరించింది. గత విద్యాసంవత్సరానికి కూడా పాత పద్ధతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అయితే 202526 విద్యాసంవత్సరం నుంచి ఇంటర్నల్ మార్కుల విధానం రద్దు చేసి, 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా, ఇటీవల ఢిల్లీలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎన్‌సిఇఆర్‌టి) నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడిన పాఠశాల విద్యాశాఖ అధికారులు.. పాత విధానాన్నే కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్: సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో 2019లో నమోదైన కేసులో సీఎం రేవంత్‌రెడ్డికి ఊరట లభించింది. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ హైకోర్టు తుదిఉత్తర్వులు జారీ చేసింది. హుజూర్‌నగర్ ఉప ఎన్నిక సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు గరిడేపల్లి పీఎస్‌లో అప్పటి ఎంపీ రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై 2019, జనవరి 19న ఎఫ్ఐఆర్ నమోదైంది. ఎలాంటి అనుమతి లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పొనుగోడులో సమావేశం నిర్వహించారన్నది ఫిర్యాదు. ఆధారాలు లేకుండా తనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టి.. ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ ఆదేశాలిచ్చారు.

## హైదరాబాద్ వరద కష్టాలకు చెక్.. రోడ్ల కింద రహస్య సంపుల నిర్మాణం

హైదరాబాద్‌లో వర్షాకాలం వచ్చిందంటే చాలు నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు తప్పవు. చిన్నపాటి వానకే రహదారులు చెరువులను తలపించడం, గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడం సర్వసాధారణం. ఈ తీవ్రమైన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది. రోడ్ల కింద భారీ భూగర్భ నీటి సంపులను (రెయిన్ వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్స్) నిర్మిస్తూ ఒకే దెబ్బకు రెండు ప్రయోజనాలను సాధిస్తోంది. ఈ భూగర్భ సంపుల నిర్మాణం ద్వారా ప్రభుత్వం బహుళ ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకుంది. వర్షం పడినప్పుడు రోడ్లపై నిలిచే నీరంతా నేరుగా ఈ సంపులలోకి చేరుతుంది. దీంతో రోడ్లపై నీరు నిలవకుండా ట్రాఫిక్ సాఫీగా సాగిపోతుంది. అదే సమయంలో సంపులలో చేరిన నీటిని ప్రత్యేక ఇంజక్షన్ బోర్ల ద్వారా భూమిలోకి ఇంకేలా చేస్తున్నారు. దీనివల్ల భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఈ విధంగా, ఒకే నిర్మాణంతో తక్షణ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం, దీర్ఘకాలికంగా పర్యావరణానికి మేలు జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నగరంలో తరచూ నీరు నిలిచే ప్రాంతాలను జీహెచ్‌ఎంసీ అధికారులు గుర్తించారు. మొత్తం 144 ప్రాంతాల్లో వరద సమస్య ఉన్నట్టు తేల్చగా, వాటిలో 50 చోట్ల పరిస్థితి తీవ్రంగా ఉంది. సమీపంలో నాలాలు, చెరువులు ఉన్నచోట నీటిని అటువైపు మళ్లిస్తుండగా, ఆ సౌకర్యం లేని చోట్ల ఈ భూగర్భ సంపులను నిర్మిస్తున్నారు. మొదటి విడతలో భాగంగా 23 ప్రాంతాలను ఎంపిక చేయగా, రూ.13.99 కోట్ల వ్యయంతో 11 చోట్ల పనులు ప్రారంభించారు. వీటిలో 10 నిర్మాణాలు ఇప్పటికే పూర్తి కాగా, మరొకటి తుది దశలో ఉంది. మిగిలిన 12 ప్రదేశాల్లో భూగర్భంలో కేబుళ్లు, పైపులైన్లు ఉండటంతో నిర్మాణం సాధ్యపడలేదు. అందుబాటులో ఉన్న స్థలాన్ని బట్టి 15 నుంచి 20 అడుగుల లోతుతో, 2.65 లక్షల నుంచి 10.4 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఈ సంపులను నిర్మిస్తున్నారు. ఈ ప్రయోగం ఇప్పటికే పలు కీలక ప్రాంతాల్లో సత్ఫలితాలనిస్తోంది. గతంలో వర్షం పడినప్పుడల్లా సచివాలయం ఎదుట, సోమాజిగూడ కేసీపీ జంక్షన్ వద్ద, రాజ్‌భవన్ సమీపంలో, పీవీ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నంబర్ 264 వద్ద రెండు, మూడు అడుగుల మేర నీరు నిలిచి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవి. ఇప్పుడు ఈ ప్రాంతాల్లో భూగర్భ సంపుల నిర్మాణంతో ఆ సమస్య దాదాపుగా పరిష్కారమైందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, మరిన్ని అనువైన ప్రాంతాలను గుర్తించి సంపుల నిర్మాణం చేపట్టాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ అధికారులను తాజాగా ఆదేశించారు.

## సివిల్స్ అభ్యర్థులకు ఎంతైనా సహకరిస్తాం

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

హైదరాబాద్: సివిల్స్ సాధించాలనుకునే అభ్యర్థులకు ఎంతయినా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. సివిల్స్‌లో తెలంగాణ విద్యార్థులే అత్యధికంగా ఎంపిక అవ్వాలని ఆయన అన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 'రాజీవ్ సివిల్స్ అభయ హస్తం'పథకం పేరుతో సివిల్స్ మెయిన్స్‌కు సన్నద్ధమయ్యే 178 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించే చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం ప్రజాభవన్‌లో జరిగింది. చెక్కులు అందించిన అనంతరం భట్టి మాట్లాడారు. సమాజంలో మానవ వనరులే బలమైన పెట్టుబడులని, వీటిని సానబట్టాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి కూడా రూ.లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక తోడ్పాటునిచ్చినట్టు చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకమని, ప్రజల జీవన స్థితిగతులను వీరే మార్చగలరన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రియాంక హాస్పిటల్ ను ప్రారంభించిన చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

## సమగ్ర మహిళల ఆరోగ్య సేవనే నాకు ముఖ్యం: డాక్టర్ శ్వేతా ప్రియాంక



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 11 : మహిళలకు అన్ని విధాలుగా అత్యంత నాణ్యమైన ఆధునిక చికిత్స అందించడమే లక్ష్యంగా డాక్టర్ శ్వేత ప్రియాంక చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొందూరు రోడ్డులో గల అపోలో ఫార్మసీ పక్కకు ప్రియాంక హాస్పిటల్ ని మాజీ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రియాంక ఆసుపత్రి ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తూ ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలతో ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకొచ్చిన డాక్టర్ శ్వేతా ప్రియాంకను ఆయన అభినందించారు. డాక్టర్ శ్వేతా ప్రియాంక మాట్లాడుతూ.. అదునాతన సాంకేతికతతో, ఆధునిక యంత్ర పరికరాలతో మహిళలకు అన్ని విధాలుగా అత్యంత నాణ్యమైన ఆధునిక చికిత్సను అందించడమే లక్ష్యంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనుక గత 5 సంవత్సరముల నుండి గైనకాలజిస్ట్ ప్రసూతి వైద్యురాలిగా మహిళలకు సేవలను అందిస్తున్నానని తెలిపారు. ఈరోజు చిన్న కొందూరు రోడ్డులో గల అపోలో ఫార్మసీ పక్కకు ఆసుపత్రిని ప్రారంభించడం జరిగిందని, ఇది ప్రజలు గమనించగలరని పేర్కొన్నారు. చౌటుప్పల్ పట్టణ వ్యాప్తంగా త్రీడీ స్కానింగ్ మిషన్ సౌకర్యంతో.. సమగ్ర మహిళల ఆరోగ్య సేవలకు గాను సాధారణ తనిఖీల నుండి ప్రత్యేక చికిత్సల వరకు విస్తృత శ్రేణి స్త్రీ జననేంద్రియ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆసుపత్రిలోని అత్యాధునిక సౌకర్యాలు మరియు నిపుణులైన వైద్య సిబ్బంది ప్రతి రోగికి ఆమె అవసరాలకు తగిన వ్యక్తిగతీకరించిన సంరక్షణ లభించేలా చూస్తామని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా ఒక వారం పాటు ఉచిత ఓపిని చూడడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రి ప్రారంభ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, సంద గళ్ళ విజయ సతీష్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, టిడిపి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య, మాజీ చౌటుప్పల్ గ్రంథాలయం చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల యేసు యాదవ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులను డాక్టర్ శ్వేతా ప్రియాంక – సుధీర్ దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# రాపోలు రాజేష్ మృతదేహానికి నివాళులర్పించిన రాపర్తి సురేష్ గౌడ్

### రాజేష్ మృతి చెందడం బాధాకరం: సీనియర్ జర్నలిస్ట్ బద్దుల మల్లేష్ యాదవ్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన యువకుడు రాపోలు రాజేష్ ఆదివారం రాత్రి 10 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు, మరణ వార్త తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ బద్దుల మల్లేష్ యాదవ్, గోల్లూరి గణేష్ సాగర్, ఏలే భాస్కర్, హయత్ నగర్ అయోధ్య కాలనీలో వారి వివాసానికి వెళ్లి రాపోలు రాజేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఒకవైపు తన తమ్ముడికి పెళ్లి సంబంధాలు చూస్తూ, తన ఉద్యోగంలో ప్రమోషన్ పొంది, తన కుటుంబాన్ని సంతోషంగా చూసుకోవాల్సిన సమయంలో చిన్న వయసులోనే గుండెపోటుతో రాపోలు రాజేష్ మృతి చెందడం బాధాకరం అన్నారు. రాపోలు రాజేష్ అంతిమయాత్రలో పాల్గొన్న సురపల్లి వెంకటేష్, నీళ్ల శ్రీధర్ గౌడ్, పున్న బలరాం, ఢిల్లీ వెంకటేష్ గౌడ్, రాపర్తి శ్రీనివాస్, వంగరి రఘుపతి, సురపల్లి జవహర్,దూసరి వెంకటేష్,రాపోలు రాజేష్ బంధుమిత్రులు అంతిమయాత్ర పాల్గొన్నారు

# నందనంలో నీరా కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలి

**గీత కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం**

**రాష్ట్రంలో పెండింగ్ లో వున్న**
**గీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలకు డబ్బులు వెంటనే విడుదల చెయ్యాలి**

**యం.వి.రమణ. రాష్ట్ర అధ్యక్షులు కల్లుగీత కార్మిక సంఘం**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమం విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందని. రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు వృత్తిలో ప్రమాదవశాత్తు ప్రమాదాలకు గురై గాయపడి. మరణించిన 710 మందికి ఎక్స్ గ్రేషియా మంజూరైన 12 కోట్ల 60 లక్షల రూపాయలను సంవత్సరం గడిచినా డబ్బులు అందించ లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా డబ్బులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలని అన్నారు. భువనగిరి జిల్లాలోని నందనంలో గీత కార్మికుల ఉపాధి అవకాశాలు పెరగడానికి నిర్మించిన నీరా కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామనీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు భువనగిరి పట్టణంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్లో జరిగిన కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది.ఇట్టి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గీత కార్మికుల సంక్షేమానికి తన మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చిందని ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినా ఇప్పటివరకు వాటిని అమలు చేయకపోవడం గీత కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. గీత కార్మికులను ఎలక్షన్ల సందర్భంగా ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని వారి సంక్షేమానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలి అనే సోయి ప్రభుత్వానికి లేదని చేతి వృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిని గీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితులలో తమ జీవన ఉపాధి కోసం చేస్తున్నారని ఏ పార్టీలు ప్రభుత్వాలు ఏలిన గీత కార్మికుల బతుకులు మాత్రం మారుత లేవని ప్రభుత్వాలు వారి సంక్షేమానికి వారి రక్షణకు శ్రద్ధ చూపెట్టకపోవడం బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు నిధులు కేటాయించాలని. ప్రతి గీత కార్మికుడు కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వాలని. నందనములో నీరా కేంద్రాన్ని తక్షణం ప్రారంభించి గీత కార్మికుల ఉపాధి అవకాశాలు పెంచాలని. ప్రతి గీత కార్మికుడికి మోటార్ సైకిల్ ఇవ్వాలని. ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ మోకు అందించాలని. వృత్తిలో గాయపడిన మరణించిన గీత కార్మిక కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషన్ పెంచాలని. వృత్తి చేస్తూ సహజ మరణం పొందిన గీత కార్మికులు కూడా 10 లక్షలు రూపాయలు వచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించి తాటి ఈత చెట్ల పెంపకానికి నీటి వసతి కల్పించి ఇవ్వాలని. గీత కార్మికులకు పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వాలని. పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రెషియోలకు నిధులు కేటాయించి తక్షణమే గీత కార్మికుల కుటుంబాలకు అందించాలని. మెడికల్ బోర్డు నిబంధనను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నేమిలె మహేందర్ మద్దెల రాజయ్య. ధూపాటి వెంకటేష్. అంతటి అశోక్. బత్తిని బిక్షం. జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల బిక్షపతి కోరుకోప్పుల కిష్టయ్య. జిల్లా కమిటీ సభ్యులు పాండాల మైసయ్య మారగోని అశోక్. మారగోని శ్రీరామ్ మూర్తి. గడ్డమీది దశరథ. ఎర్ర రవీందర్. చెరుకు మల్లేశా. కొండం రఘురాములు పాండవుల లక్ష్మణ్. పంజాల శ్రీనివాస్. బత్తిని సత్యనారాయణ. రంగ కొండల్. పరుశరాములు. మునుకుంట్ల లెనిన్. మల్లెగొని లక్ష్మయ్య. మచ్చ భాస్కర్.



# సిటీ కేర్ ఫార్మసీ మెడికల్ షాపును ప్రారంభించిన కార్పొరేటర్ హమీద్ పటేల్

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ గచ్చిబౌలి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ కేర్ ఫార్మసీ మెడికల్ షాపును ముఖ్య అతిథిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ విచ్చేసి ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా సిటీ కేర్ ఫార్మసీ మెడికల్ షాపు యాజమాన్యం సమీర్ అలీగారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ , సీనియర్ నాయకులు బిక్షపతి, దీపక్, రంగారావు, శ్రీకాంత్, బాలాజీ, రాము, ఫరాన్ తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీని విజయవంతం చేయాల

**కరపత్రంవిడుదల చేసి పల్లగొర్ల మోదీరాందేవ్**



ప్రత్యేక ప్రతినిధి (వార్తా మిర్రర్ ) ఆగస్టు 11 : భువనగిరి :ఓబీసీ సమస్యల పైన ఆగస్టు 18 19 న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరి పట్టణ కేంద్రంలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసి అభివాదం చేశారు లి%దీఎ% వి ద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ MP ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో బీసీ సమస్యల పరిష్కారం కోసం జాతీయ సెమినార్,జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి తరలిరావాలని అన్నారు చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే %ాజ, ా,దీజ% బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రానున్న బడ్జెట్లో బీసీలకు రెండు లక్షల కోట్లు కేటాయించాలని అలాగే విద్యారంగానికి కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నారు ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు బీసీలకు రాను ఎన్నికల్లో 42% జీవో తీసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియం బర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని సంక్షేమాష్టలకు సొంత భవనాలు నిర్మించాలని మెస్చా ర్జులు 3,000లకు పెంచాలని , రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం ఢిల్లీలో సవతి తల్లి ప్రేమతో ధర్నా చేస్తున్ననారు బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ లేకుండా ఎన్నికల నిర్వహిస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని అగ్నిగుండం చేసుకొని హెచ్చరించారు లిఈ సమావేశంలో సంపత్, మంజుల, శిరీష గౌడ్, ఉమా రెడ్డి, స్నేహ, రమాదేవి, ఉదయ్ శ్రీ, మానస, ప్రత్యూష, విగ్నేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా చింతల గణేష్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో గల హనుమాన్ యూత్ అసోసియేషన్ (రి. నెం. 712/08) సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవ కమిటీ (2025) ని ఎన్నుకోవడం జరిగింది ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా చింతల గణేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉత్సవ కమిటీ గౌరవ సభ్యులుగా సుర్వి శ్రీశైలం,పల్లె సురేష్, వీరమళ్ళ అరుణ్, ఆవుల రాజు, పల్లె ఆనంద్ గౌడ్, మాదగోని లక్ష్మణ్, వీరమళ్ళ మణికంఠ, పందుల లింగస్వామి, గవ్వల సన్నీ లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాపర్తి ప్రదీప్ గౌడ్, గౌరవ సభ్యులు దూసరి శ్రీశైలం,వీరమళ్ళ వెంకటేష్ గౌడ్ ,బొమ్మని రఘు,సుర్వి వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీపీ మండల్ జయంతి ఉత్సవ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ జేరుపాటి జైపాల్

**తెలంగాణ రాష్ట్ర బీసీ వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బిపి మండల్ జయంతి వారోత్సవాలు**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : .మండల్ కమిషన్ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు సీనియర్ ఎంబీసీ చైర్మన్ జైపాల్ ద్వారా బీపీ మండల్ చిత్రపటానికిఘనంగా నివాళులు అర్పించారు. బిపి మండల్ జయంతివారో త్సవాలు జరుపుకుంటున్న క్రమంలో ఈరోజు లింగంపల్లి బీసీ కార్యాలయం ఎంబిసి చైర్మన్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైపాల్ బి పి మండల్ చిత్రపటానికి పూలమాలతో పూలతో సత్కరించి ఘనంగా నివాళు లర్పించారు. మరియు తెలంగాణ అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ బృందం కూడా పూలదండతోపూలతో సత్కరించి గొప్పగా నివాళు లర్పించారు బిపి మండల్ జిందాబాద్ బీపీ మండల్ అమర్హై హై బిపి మండల్ ఆశయాలను సాధిస్తాం బీపీ మండల్ యొక్క 40 సిఫారసులను సరైన మార్గం ప్రకారం పార్లమెంట్ ద్వారా అమలు చేయాలి అని నినాదాలతో జయంతి ఉత్సవాలు జరుపుకుంటూ సంతోషంతో నివాళు లర్పించారు. బేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ముఖ్యంగా బిపి మండల్ గారి 40 సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయం కొరకు రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది పేదరిక నిర్మూలనలో భాగంగా బీసీలం దరి యొక్క ఓట్లతో అధికారం సాధించాలని భారత సమాజంలో ధనవంతులు నిరుపేదల మధ్య అంతరాళ్లు పెరిగిపోయినందున బీసీలకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ అందరికీ పేదరిక నిర్మూలన సమస్యను దూరం చేసుకోవటానికి పోరాటమే ఏకైక మార్గం మరియు అందరు ఏకమై గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు రాజకీయ అధికారం సాధించుకొని ప్రణాళిక ద్వారా అన్ని సమస్యలు ముఖ్యంగా విద్య ఉద్యోగం ఉపాధి వైద్యం మరియు అన్ని రకాల బీసీలు అభివృద్ధి చెందుటకు పోరాటం చేయాలి ఉద్యమంతో అధికారం సాధించాలి అప్పుడే మన సమస్యలు తీరగలని పేర్కొన్నారు .బిసి ఎంబీసీ చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడమే కాకుండా బీసీల సంక్షేమానికి పాటుపడుతుందని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అగ్రవర్ణ ముఖ్యమంత్రి నిర్ణయాలతో అధికారం తీసుకొని బీసీల సంక్షేమం దృష్ట్యా అన్ని విధాల బీసీలకు సాహాయం చేస్తున్నారని ఈ మధ్యనే శ్రీహరి కి మంత్రి పదవి కూడా ఇవ్వడం జరిగింది. బీసీలకు ఎలాంటి అన్యాయం జరిగిన మా వద్దకు రండి నేను అన్ని విధాల మీకు సహాయం చేస్తాను నా పరిస్థితి దాటి ఉంటే ముఖ్యమంత్రిని కలిసి చర్చించి బీసీల సమస్యలు తీరుస్తానని జయపాల్ చెప్పడం జరిగింది ముఖ్యంగా ఎన్నికల్లో సర్పంచులు ఎంపిటిసి జెడ్పిటిసిలు ఎక్కువగా గెలవటానికి ఆస్కారం ఉంది కాబట్టి పోటీ చేసి గెలవాలని సూచించడం జరిగింది. ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి ఢిల్లీ వరకు అన్ని విధాల బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు మనం ఏకమై ఓటువేసుకుంటే మనదే అధికారం అవుతుంది పార్లమెంట్ లోనూ అసెంబ్లీలోను సత్తా చాటాలనిగ్రామీణ ప్రాంతం నుండి కార్పొరేషన్ లోను కార్పొరేటర్లను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు ముఖ్యంగా బీసీలకు జరుగుతున్న అన్యాయం రాజకీయ సామాజిక ఆర్థిక ఫలాలు మనం పొందటానికి ఉద్యమం చేయక తప్ప దు బీసీలు ఏకమై ఎస్సీ ఎస్టీ మైనారిటీష్లను కలుపుకొని పోరాటం చేసి అధికారం సాధించాలని పిలుపునిచ్చారు ఇందులో భాగంగా బీసీలందరూ సంఘాలు కులాలు అందరూ కలిసి ఉద్యమానికి అందరూ సహకరించి బలోపేతం చేయాలని పేర్కొనడం జరిగింది ఈ సమావేశంలో ఎంబీసీ చైర్మన్ జైపాల్ తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్. కె. సాయన్న ముదిరాజ్ శేరిలింగంపల్లి సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బి కృష్ణముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు బీసీ సంక్షేమ సంఘండి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ శ్రీరామ్ సైదులు శేర్లింగంపల్లి మహిళా అధ్యక్షురాలు లలిత రాణి కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు విజయలక్ష్మి ఎంఐజి అధ్యక్షురాలు సంగమ్మ మరియు మహిళలు అభిమానులు అందరు పాల్గొని బిపి మండల్ గారి చిత్రపటానికి దండలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు.

# రైతు భీమా పథకం కింద రైతులు రైతు వేదికల్లో ఈ నెల 13వరకు దరఖాస్తు చేసుకోవాలి

**- ఇంచార్జి ఎడిఎ సైదానాయక్**



మిర్యాలగూడ, ఆగస్టు 11:-( వార్త మిర్రర్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమా-2025-26 భీమా సంవత్సరం కింద కొత్తగా పట్టాదారు పాస్బుక్ పొందిన వారు5 జూన్ 2025 వరకు భూభారతిలో డిజిటల్ సంతకం అయి ఉండాలి, ఇంతకుముందు దరఖాస్తు చేసుకోని 18-59 ఏళ్ల రైతులు ఈ నెల11 సోమవారం నుండి 13 వరకు మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని రైతువేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నేరుగా దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ ఇంచార్జి ఎడిఎ డి.సైదానాయక్ విలేఖరులకు తెలిపారు. రైతు బీమా పథకం కింద నమోదైన రైతులు ఏ విధంగా మరణించినా (సహజ మరణం కూడా)వారి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందుతుందన్నారు. పథకం రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు.18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు రైతుబీమాకు అర్హులు. 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే అన్నారు.5 జూన్ 2025 వరకు కొత్తగా పాస్బుక్లు పొందిన రైతులతో పాటు, గతంలో అర్హత ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకోని రైతులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించటం జరుగుతుంది .రైతు బీమా చేసుకోవడానికిదరఖాస్తు ఫారంతో రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా 5 జున్ 2025 వరకు భూ భారతిలో డిజిటల్ సంతకం అయిన ఆన్లైన్ పత్రం,ఇంతకుముందు రైతు భీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా నామినీని మార్చాలనుకున్న క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దరఖస్తూ ఇవ్వాలన్నారు.దరఖాస్తు ఫారం తప్పనిసరిగా రైతు వేదికకు వచ్చి ఇవ్వాలన్నారు.

# ఖబర్దార్ ఆనంద్ కుమార్..! గుర్రాల రాంభూపాల్ రెడ్డి హెచ్చరిక

## ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదు

## ఆచారికి తక్షణమే క్షమాపణలు చెప్పాలి



కల్వకుర్తి ఆగస్టు 11 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారంబీజేపీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూఈ నెల ఆరో తారీఖున కల్వకుర్తి పట్టణంలో జరిగిన బిజెపి ధర్నా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీల హామీని ప్రజల సాక్షిగా నిలదీయడంతో రాబోయే స్థానిక ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందుతుందని భయాందోళనలకు గురై కంగుతిన్న స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఆనంద్ కుమార్ 45 ఏళ్లుగా ఒకే పార్టీ ఒకే జెండా ఒకే అజెండాతో పని చేస్తున్న తల్లోజు ఆచారిని ఆరుసార్లు ఓడిపోయావని బీసీ కమిషన్ సభ్యుడిగా పనిచేసి లోన్లు తేలేదని కించపరుస్తూ తిట్టడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. నువ్వు ఒక్కసారి వెనుక తిరిగి నీ వీపు నువ్వు చూసుకో మొదటిసారి కాటన్ మిల్ ఎలక్షన్ లో చిత్తరంజన్ దాసు కాలు పట్టుకొని గెలిచావు గుర్తులేదా ఇప్పటికీ 9 సార్లు ఓడిపోయిన నువ్వు కౌన్సిలర్ గా,ఎంపీటీసీ, సర్పంచ్ గా అదేవిధంగా కాటన్ మిల్లు ఎలక్షన్ లో 100 నుంచి 1000 ఓట్లతో ఓడిపోయిన నువ్వు ఆచారిని విమర్శించే అంత స్థాయి నీకు లేదని మండిపడ్డారు. ప్రతి ఎలక్షన్ లో అధిక ఓట్లతో ముందుకు వెళ్తూ కల్వకుర్తి ప్రజల చేత మన్నన పొంది కల్వకుర్తి ప్రజల ప్రేమాభిమానాలు ఆస్తులుగా సంపాదించిన తల్లోజు ఆచారీ ని కించపరుస్తావా ఊసరవేల్లి మాదిరి పార్టీలు మారే నువ్వు మాట్లాడడం సమంజసం కాదని అన్నారు.ఆచారినునుగు మీసాల వయసు నుంచి 45 ఏళ్లుగా ఒకే పార్టీలో పనిచేస్తూ ఎన్ని గొప్ప గొప్ప అవకాశాలు వచ్చినా కలలో కూడా పార్టీ మారే ఆలోచన చేయకుండా నిరంతరం కల్వకుర్తి ప్రజల గురించి తప్పా తన వ్యక్తిగత జీవితం కూడా మరచి కల్వకుర్తి ప్రజల కోసం శ్రమిస్తున్న రాజకీయ శ్రామికుడు తల్లోజు ఆచారనిఆయన బీసీ కమిషన్ ద్వారా ఏం న్యాయం చేశాడని ప్రశ్నించిన ఆనంద్ కుమార్ అసలు బీసీ కమిషన్ అంటే ఏంటో తెలుసా ఒక ఉన్నత విద్యావంతుడిని అని చెప్పుకుంటావు కదాబీసీ కమిషన్ కు నిధులు ఉండవన్న సంగతి నీకు తెలియదా బీసీ కమిషన్ అనేది కేవలం బీసీలకు న్యాయం చేయడానికి మాత్రమే ఏర్పడ్డ ఒక రాజ్యాంగ వ్యవస్థ అని నీకు తెలియదా ఆచారి బీసీ కమిషన్ అయిన తర్వాతనే ఈ దేశంలో కేంద్రీయ విశ్వవిద్యాలయంలో, యూనివర్సిటీలో,ఎంబీబీఎస్ సీట్ల విషయంలో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు, అమలుపరిచారన్న సంగతి నీకు తెలియదా బీసీ కమిషన్ ద్వారా దక్షిణ భారతదేశంలో ఎంతోమంది బీసీ ఉద్యోగులకు బీసీ ప్రజలకు న్యాయం చేశాడన్న సంగతి మరిచిపోయావా.మాట్లాడితే బీసీ బిడ్డ అని చెప్పుకుంటావు కదా కల్వకుర్తి పట్టణంలో గత 30 ఏళ్ళ నీ రాజకీయ చరిత్రలో ఏ ఒక్కరికి ఏం చేసావో ఏ బీసీని ఉద్ధరించావో చూపిస్తావా ఒక్క బీసీనైనా రాజకీయ నాయకుడిగా ఎదగనిచ్చావా..ఖబర్దార్ ఆనంద్ కుమార్ నీ తప్పు తెలుసుకుని తల్లోజు ఆచారికి వెంటనే క్షమాపణ చెప్పాలని నేను డిమాండ్ చేశారు.

### మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ

పదవుల కోసం పార్టీలు మారే మీరు అలుపెరుగని పోరాటయోధులైన తల్లోజు ఆచారి గురించి మాట్లాడడం హాస్యాస్పదం.మొన్న ఆరో తారీకు జరిగిన ర్యాలీలో 100 మంది పాల్గొన్నారు అని అనడం నీఅవివేకం ర్యాలీలో పాల్గొన్న వందలాది మంది అర్హులైన లబ్ధిదారులను కించపరచడం మీఅహంకారానికి నిదర్శనమని,మీ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ 2000 పెన్షన్ ను 4000 చేస్తాం అనలేదా ప్రతి మహిళకు నెలకు రూ"2500, ఆడపిల్ల పెళ్ళికి లక్ష రూపాయలు తులం బంగారం,ప్రతి రైతుకు రెండులక్షల రూ రుణమాఫీ,ఎకరాకు ప్రతి సంవత్సరం రూ "15000,మీరు ఇచ్చిన 6 గ్యారంటీల దొంగ హామీల మీద మాట్లాడితే ఆచారిని తిడతారా.నిజాలని గుర్తుంచుకొని మాట్లాడితే మీకే మంచిది ప్రశాంతమైన కల్వకుర్తిలో ఉద్దేశ పూర్వకంగా చిచ్చులు పెట్టాలని చూసే మీ కుటిల రాజకీయం ఇక పై చెల్లదు మీరు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని తల్లోజు ఆచారి గారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ సీనియర్ నాయకులు, సూర్య కృష్ణ గౌడ్,నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరేడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, పాలకూర్ల రవి గౌడ్, సురేందర్ గౌడ్, గుండోజు గంగాధర్, నాప శివ,కొల్లూరు శ్రీధర్,తగుళ్ల వెంకటేష్ యాదవ్, లక్ష్మీ నరసింహ, సాయి,తోడేటి అరవింద్ రెడ్డి, వాకిటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ అసోసియేషన్ కాలనీకి పూర్తిగా చట్టబద్ధత ఉంది

### తమ కాలనీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన పోగుల రాంబాబు, రాజేందర్ రెడ్డ



ఎల్బీనగర్,11 ఆగస్టు : వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చట్టబద్ధలతో మూడేళ్ల క్రితం ఏర్పాటు చేశామని, తమ కాలనీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపట్ల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పోగుల రాంబాబు, రాజేందర్ రెడ్డిలు హెచ్చరించారు.వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు కార్యదర్శి రాజేందర్ రెడ్డి సభ్యులు వేణుగోపాల్ లు మాట్లాడుతూ వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్టర్ నెంబర్ 981/2022 గా రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశామని గుర్తు చేశారు. వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ అసోసియేషన్ లో 250 మంది సభ్యులు సభ్యత్వాన్ని పొందారని, అందరి సమన్వయంతో కాలనీ అభివృద్ధిని చేసుకుంటారని తెలిపారు. వైదేహినగర్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (1834/1990 )కు మాత్రమే చట్టబద్ధత ఉందని, అట్టి కాలనీ సమావేశంలో తమపై ఆరోపించిన వారికి హెచ్చరిస్తున్నామని చెప్పారు.అందుకనే రోడ్డు అవతల ఉన్న వారి అసోసియేషన్(1834/1990) కు సంబంధించిన సభ్యులు, మా నార్త్ అసోసియేషన్ సభ్యులను కలిసి, మీరే మా కాలనీ బాగోగులు, రోజువారి సమస్యలు చూడాలని వారు తెలియజేయడం జరిగిందని తెలిపారు.వారి సమావేశంలో సంస్కారం లేకుండా అక్కడ అసోసియేషన్ సభ్యులు, మా నార్త్ కాలనీ అసోసియేషన్కు సంబంధించిన లే అవుట్ బోర్డులను, సైన్ బోర్డులను తొలగిస్తామని అక్కడి కాలనీ సభ్యులు మాకు చెప్పారని గుర్తు చేశారు. భవిష్యత్తులో అటు వంటి కార్యక్రమాలు ఏమైనా చేసినట్లయితే వారే నైతిక బాధ్యత వహించాలని, భవిష్యత్తులో అలాంటి దుశ్చర్యలు చేపడితే మా అసోసియేషన్ తరపున చట్టబద్ధంగా సివిల్ మరియు క్రిమినల్ చర్యలు చేపడతామని పోగుల రాంబాబు హెచ్చరించారు.ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి సహాయ సహకారాలతో118 జీవో ద్వారా 85% మా నార్త్ కాలనీలో కన్వేయన్స్ డీడ్లు పొందారని, మిగిలిన వారు 118 జీవో అమలును ఎలక్షన్ కోడ్ వలన ఆపడం వల్ల పొందలేక పోయారని తెలిపారు.118 జీవో అమలు పునరుద్దరణ కొరకు సుధీర్ రెడ్డి ని అనేకసార్లు కలిశామని గుర్తు చేశారు.118 జిఓ ద్వారా కన్వేయన్స్ డీడ్స్ పొందిన ఇంటి యజమానులకు ప్రాపర్టీ టాక్స్ తో పాటు వేకెంట్ టాక్స్ వస్తుందని, దీన్ని తొలగించాలని గతంలో సుధీర్ రెడ్డి కి మా నార్త్ కాలనీ, ఒక కాలనీవాసులు ఇవ్వడం జరిగిందని చెప్పారు.కాలనీ వాసుల అభీష్టం కొరకు ప్రజాప్రతి నిధులు కాలనీ ని అభివృద్ధి చేయాలి కానీ, ఇతర కాలనీ అసోసియేషన్ అధ్యక్షులతో కొబ్బరి కాయలు కొట్టిచ్చి, మా కాలనీ అసోసియేషన్ ను కించపరచడం సమంజసం కాదని, ఈ విషయాన్ని కాలనీ వాసులు గమనిస్తున్నారని, భవిష్యత్తులో ప్రజా ప్రతినిధులు ఇలాగే పునరావృతం కాకుండా అభివృద్ధికి సహకరిస్తే కాలనీ వాసులు హర్షిస్తారని రాంబాబు గుర్తు చేశారు. తమ కాలనీ పరిధిలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా కళ్యాణమండపం మా నార్త్ పరిధిలో ఉన్నదని త్వరలో దీని గురించి విస్తృత సమావేశాన్ని ఏర్పరిచి సభ్యులతో చర్చించి ప్రజోపయోగంగా, చట్టబద్ధంగా తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 11ఈనెల 19 నుండి 22 వరకు హైదరాబాద్ లో జరిగే సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో సిపిఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాటి నుండి నేటి వరకు నిరంతరం పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడేది ఎర్రజెండా మాత్రమే అని ప్రపంచంలో అత్యంత కార్మికులు కలిగిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగు, త్రాగు నీరు కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐకే ఉందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలలో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కలకొండ సంజీవ, సిపిఐ నాయకులు బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్, రొండీ నరసింహ, బోయ అంకులు, దాసరి అంజయ్య, నీల బిక్షపతి, బెదరకోట యాదయ్య, దాసరి యాదయ్య, ఉబ్బు దర్శన్, దాసరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

# 23 కోట్ల 10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు వరద నీటి కాల్వ నిర్మాణం

### శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి కాలనీ, రైల్ విహార్, పాపిరెడ్డి కాలనీ, సుదర్శన్ నగర్, భాగ్యలక్ష్మి నగర్, మారుతి నగర్, సెంట్రల్ పార్క్ ఫేస్ 2, శిల్ప గార్డెన్, వెంకటేశ్వర నగర్, క్యామ్లెట్ లే ఔట్, మసీదు బండ సి ఎం సి లే ఔట్, ఇందిరా నగర్ కాలనీలలో రూ. 15 కోట్ల 83 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం వెంకట్ రెడ్డి కాలనీ, రైల్ విహార్, పాపిరెడ్డి కాలనీ, సుదర్శన్ నగర్, భాగ్యలక్ష్మి నగర్, మారుతి నగర్, సెంట్రల్ పార్క్ ఫేస్ 2, శిల్ప గార్డెన్, వెంకటేశ్వర నగర్, క్యామ్లెట్ లే ఔట్, మసీదు బండ సి ఎం సి లే ఔట్, ఇందిరా నగర్ కాలనీలలో రూ. 15 కోట్ల 83 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కై గతంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినది అని గాంధీ తెలియచేసారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాల లో అభివృద్ధి చేస్తామని, శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని గాంధీ తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని గాంధీ తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాననిగాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని గాంధీ తెలిపారు పాపిరెడ్డి కాలనీ ముఖద్వారం ప్రారంభించడం జరిగినది.



# షాబునగర్లో 18 నెలల ప్రగతిపై ఇంటింటి ప్రచారం

మిర్యాలగూడ , ఆగస్టు 11:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం షాబునగర్ 34వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ 18 నెలల్లో చేసిన 18 ప్రభుత్వ పథకాల అయిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ తదితర పథకాల గురించి గడపగడపకు వెళ్లి ప్రజలకు తెలిపారు. ప్రజా ప్రభుత్వం నెలకొల్పిన 18 నెలల్లోనే ఇన్ని పథకాల అమలు పట్ల వార్డు ప్రజల హర్షం తెలిపారు. కార్యక్రమంలో 34 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఉబ్బపల్లి కాశయ్య, చాంద్ పాషా, రాపోలు శీను, ఎన్.వెంకటేశ్వర్లు , బిక్షపతి మరియు వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# భీమారం సూర్యాపేట రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలి

### - సిపిఎం మండల కార్యదర్శి శశిధర్ రెడ్డి

మిర్యాలగూడ , ఆగస్టు 12:-( వార్త మిర్రర్) భీమవరం సూర్యాపేట రోడ్డును గాలికి వదిలేసిన ప్రజాప్రతినిధులు అధికారులు ఈ రోడ్డు సమస్యను పట్టించుకోకపోతే ప్రజా పోరాటాలు తప్పవని సిపిఎం మండల కార్యదర్శి పాదురి శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం రోడ్డును పరిశీలించి మాట్లాడుతూ 15 సంవత్సరాలు కావస్తున్న రోడ్డు పూర్తి కాకుండా పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పైన చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాలు వచ్చి ప్రజలు నడవలేని పరిస్థితిలో బస్సులు తిరగలేని పరిస్థితిలో భీమవరం సూర్యాపేట రోడ్డు పరిస్థితి ఘోరంగా ఉన్నదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ రోడ్డు పూర్తి కాకముందే ఈ కాంట్రాక్టర్ మరో ఏరియా రోడ్డు బట్టి అవి కూడా చేయకుండా గాలికి వదిలేస్తా వున్నాడు కాంట్రాక్టర్ పై చట్టపర చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వేములపల్లి అడ్డరోడ్డు నుండి భీమారం బ్రిడ్జ్ వరకు రోడ్డు మరమత్తులు తక్షణమే చేయాలని వారు కోరారు. లేనిఎడల అధికారులు గాని ప్రజాప్రతిని గాని ఈ రోడ్డున తిరగనియ్యమని ఆయన హెచ్చరించారు. ప్రజల బాధలు పట్టించుకోలేని ప్రజాప్రతినిధులు, అధికారులు అవసరమా అని ఆయన అన్నారు. సమస్యను ఈ నెల 14కల్లా పరిష్కరించకపోతే 17న మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడ్తామని శశిధర్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో లింగయ్య, వెంకటరమణ, శ్రీహరి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.




# ఎస్ఆర్ డిజి పాఠశాలలో షీటీం అవగాహన సదస్సు

మిర్యాలగూడ ఆగస్టు 11:-( వార్త మిర్రర్) బాలికలు, మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని మిర్యాలగూడ షీ టీం ఏఎస్ఐ తబితరాణి అన్నారు. సోమవారం స్థానిక ఎస్ఆర్ డిజి పాఠశాలలో షీటీం కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు, మహిళల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఆపదలో ఉన్న మహిళలు, యువతులు, బాలికలు ఆపత్కాలంలో షీ టీం నుండి ఎలాంటి సహాయం పొందవచ్చో, ఫిర్యాదు ఎలా చేయవచ్చో, సైబర్ వేధింపులు ఎటాక్ లు, నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆకతాయిల వేధింపులపై ఎలా స్పందించాలి, షీ టీం సహకారం, బాల్య వివాహాల నియంత్రణ, సోషల్ మీడియా 100, 1930 తదితర టోల్ ఫ్రీ ల వినియోగం, సహాయంపై వివరించారు. అత్యవసర సమయాలలో బాధిత మహిళలు 8712670235 ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల జోనల్ ఇంచార్జి స్నేహలత, ప్రిన్సిపాల్ జానీ, ఉపాధ్యాయులు, 9, 10తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా రైతు నాయకుడి జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 11 : చౌటుప్పల్ మున్సిపాలిటీ భీఆర్ఎస్ సీనియర్ నాయకులు,రైతు సమన్వయ కమిటీ సహాయ కార్యదర్శి బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు మున్సిపాలిటీలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో రైతులు అతని అభిమానులు ఘనంగా నిర్వహించారు.ముందుగా గజమాలతో వారిని ఘనంగా సన్మానించి వారితో కేక్ కట్ చేపించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. నా 50వ జన్మదినం సందర్భంగా నాపై ప్రేమ అభిమానాలను చూపించిన అభిమానులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఏడాది సమగ్రంగా వర్షాలు పడి రైతులు అధిక దిగుబడితో లాభాలు పొందాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో భీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తొర్పునూరి మల్లేష్ గౌడ్, తొర్పునూరి వెంకటేష్ గౌడ్, తొర్పునూరి శ్రీశైలం గౌడ్, ఉష్కాగుల శ్రీశైలం గౌడ్, సుర్కంటి శంకర్ రెడ్డి, ఉష్కాగుల మురళి, సుర్కంటి ప్రభాకర్ రెడ్డి, ఉష్కాగుల శేఖర్ గౌడ్, తొర్పునూరి శేఖర్ గౌడ్, ఆరుట్ల యాదయ్య, ఆరుట్ల నరసింహ, బోదుల రామచంద్రం, ఆరుట్ల లింగస్వామి, తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



**తన కుమారుడు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి-దివ్య రెడ్డి ల వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన...**

**టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి...**

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...ఈనెల 17న శంషాబాద్ లోని జిఎంఆర్ అరేనా కన్వెన్షన్ హాల్లో తన కుమారుడు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి –దివ్య రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలి అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా వారి నివాసంలో తమ కుటుంబ సభ్యులతో కలిసి శుభలేఖను అందజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జక్కడి శివచరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సంస్థాన్ నారాయణపూర్ లో వైభవంగా ముత్యాలమ్మ బోనాల వేడుక

**తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీక ౹-స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు డప్పుల వాయిద్యాలతో, ముత్యాలమ్మ తల్లి కి పసుపు, కుంకుమలతో చీరలు అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు తమ కోరికలు నెరవేర్చాలని అమ్మవారిని వేడుకున్నారు, ముత్యాలమ్మ బోనాల వేడుకలో పాల్గొన్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ పాడిపంటలు సస్య శ్యామలంగా ఉండాలని, వర్షాలు బాగా కురవాలని, రైతులు పండించే పంటలలో అధిక దిగుబడి రావాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గ్రామంలోని వ్యాపారాలు అభివృద్ధి చెందాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నామని తెలిపారు, ఈ బోనాల మహోత్సవంలో గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



**సమాచార హక్కు ప్రచార్ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం**

**నేరేడు గొమ్ము మండల కేంద్రంలో బ్యాంకు హాస్పటల్ ఏర్పాటు చేయాలని వినతి**

దేవరకొండ ఆగష్టు 11 వార్త మిర్రర్ సమాచార హక్కు ప్రచార్ సమితి ఆధ్వర్యంలో సోమవారం నాడు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నేరేడు గొమ్ము మండల కేంద్రంలో బ్యాంకు, హాస్పటల్ ను ఏర్పాటు చేయాలని సమాచార హక్కు ప్రచార సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మండల కేంద్రంలో దాదాపు 35 వేల జనాభా ఉన్నప్పటికీ ప్రతిరోజు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ దేవరకొండ పట్టణానికి సుదూర ప్రాంతాల నుండి వెళ్తున్నారని వారు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం వారి ఆరోగ్య పరిస్థితుల కు అనుకూలంగా ఆసుపత్రిని వారి యొక్క లావాదేవీలకు అనుగుణంగా బ్యాంకు ఏర్పాటు చేయాలని వారు వినతిపత్రం ద్వారా కలెక్టర్ కు విన్నవించారు. వారితోపాటు మండల అధ్యక్షులు నారామోని హరీష్ పీఏ పల్లి మండల అధ్యక్షులు కస్నా మండల ప్రధాన కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



**దుర్గామాత పలహారం**

**బండి కార్యక్రమంలో పాల్గొన్న -డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ రాంనగర్ లో రావుల సంతోష్ వారి నివాసంలో దుర్గామాత పూజా కార్యక్రమానికి హాజరైన, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ మన నివాస గృహంలో అమ్మవారికి పూజలు చేస్తే, ఎంతో కలిసొస్తుందని అన్నారు, ప్రతి ఒక్కరూ సంస్కృతి సాంప్రదాయాలతో వాస్తు నియమాలతో ,ఈ ప్రతి ఒక్కరూ నిష్టతో మన పూజలను నిర్వహించాలని తెలిపారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

# ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను విజయవంతం చేయండి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు**




దేవరకొండ ఆగష్టు 11 వార్త మిర్రర్ :ఈనెల ఆగస్టు 12 నుంచి 31వ తేది వరకు జరిగే ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం నాడు దేవరకొండ పట్టణంలో పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ముఖ్య నాయకుల సమావేశానికి. హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో స్వాతంత్రం రాక ముందు దేశ స్వాతంత్రమే లక్ష్యంగా 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ లోని లక్నో నగరంలో ఏర్పడిన మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఏఐఎస్ఎఫ్ చరిత్రలో నిలిచిందని, దేశ స్వాతంత్ర పోరాటంలో ఎంతో మంది యువ కిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని, నాటి నుంచి నేటి వరకు దేశ సమగ్రతపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావించి 90 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈనెల ఆగస్టు 12 తేది నుంచి 30వ తేది వరకు ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వార్షికోత్సవాలను విద్యార్థులు, అభ్యుదయ వాదులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్, సహాయ కార్యదర్శి ఎనమల సాయి, డివిజన్ సమితి సభ్యులు దాసరి శివ, కె భాను, ఎస్ వినయ్, పి మధు,ఎం అరవింద్, మహేష్ పాల్గొన్నారు.

# మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా




వార్తా మిర్రర్ మోత్కూరు ఆగష్టు 11 2026 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న నియోజకవర్గ పునర్విభజనలో మోత్కూరు మండలాన్ని అసెంబ్లీనియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయంలో ఏ .ఎస్.ఓ. కృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇరవై ఏళ్లకు కేంద్ర ప్రభుత్వం చేపట్టే నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 119 స్థానాలకు అదనంగా ముప్పై నాలుగు నియోజకవర్గాలు ఏర్పాటు కానున్నాయని తెలుస్తోందన్నారు. ఉమ్మడి నల్లగొండ ( ప్రస్తుతం) యాదాద్రి జిల్లాలో అంత్యంత్య వెనుకబడిన మండలంగా మోత్కూరు ఉందన్నారు. నూతనంగా ఏర్పాటు కానున్న నియోజకవర్గ పునర్విభజన లో భాగంగా గుండాల, అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం ) మోటకొండూరు, మండలాలకు అనుసంధానంగా ఉన్నా మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయవల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈఐదు మండలాలలో అరవై ఎనిమిది రెవెన్యూ గ్రామాలు, తొంబై గ్రామపంచాయతీ తో పాటు 2011 జనాభా లెక్క ప్రకారం ( ఒక లక్షా డెబ్బీ మూడు వేలు ) జనాభా ఉందని, ఈ 14 సంవత్సరాలు జనాభా లెక్క పరిశీలిస్తే మరో యాభై వేలు పెరగవచ్చని, తద్వారా మోత్కూరు నియోజవర్గం ఏర్పాటు కావడానికి అన్ని అర్హతలు ఉంటాయని పేర్కొన్నారు. అభివృద్ధి ఆమడ దూరంలో ఉన్నా మోత్కూరు మండలాన్ని నియోజకవర్గం ఏర్పాటు చేయుటకు అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి, స్థానిక నాయకులు లింగంపల్లి రఘువర్ధ న్ రావు, ఎడ్లనరేందర్, గొలుసుల శ్రీనివాస్ రేవల్లి రవి ప్రసాద్, కోల మహేష్ , కొయ్యలకారి జాహంగీర్ గొలుసుల కొండయ్య, కురిమేటి యాదయ్య, మహ్మద్ రఫీ లక్ష్మీ,ధనమ్మ , బీసు మధు, తొగిటి మనోరాచారి, వెంకన్న పాల్గొన్నారు.

# కనబడుటలేదు



దేవరకొండ ఆగష్టు 11 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన వల్లపు శ్రీనయ్య తండ్రి వీరయ్య (60) ఈనెల 5వ తేదీ న ఇంటి నుండి 10 గంటల సమయంలో బయటకు వెళ్లి తిరిగి రాలేదని వారి బంధువులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని పట్టణ సిఐ తెలియజేశారు. వారు ఇంటి నుండి బయటకు వెళ్లే సమయంలో నలుపు రంగు ష ర్ట్ వైలెట్ కలర్ లుంగీ ధరించి ఉన్నారని ఈ వ్యక్తి ఎవరికైనా కనబడితే దేవరకొండ పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని 8712670154 ఈ నెంబర్కు సమాచారం ఇవ్వాల్సింది గా పోలీసులు కోరారు.



**వృద్ధుల వితంతువుల వికలాంగుల పెన్షన్ పెంచాలి**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 11 ... బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాభవన్ లో ఆసరా పెన్షన్ వృద్ధుల వితంతువుల వికలాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్తో సోమవారం ప్రజాభవన్ లొ బాలాపూర్ మండలం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి బోర్ర రవి మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెస్ జిల్లా అధ్యక్షులు రావుగాళ్ళ బాబు మాదిగ పాల్గొన్ని మాట్లాడుతూ ఆదివారం 17 .8 .2025 పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ బాలాపూర్ మండలం కు రావడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సమావేశంలో తెలిపారు ఈ సమావేశంలో బాలాపూర్ ఎన్ డి డబ్ల్యూ ఏ మండలం వికలాంగుల అధ్యక్షుడు మహేష్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణ లింగస్వామి శ్రీనివాసు నరసింహ ఆంజనేయులు మహేశ్వరం మండల ఎమ్మెస్పీ అధ్యక్షులు కృష్ణ మాదిగ మస్కూరి సుధాకర్ బోయిని ఎల్లన్న వంక ఉపేందర్ మాదిగ డీకే నరసింహ మాదిగ చింతల్లో చిన్న మాదిగ వంక ప్రభాకర్ మాదిగ చిర్ర బలరాం ఇంద్ర పల్లి కుమార్ మహిళా నాయకురాలు ఇందిరా అరుణ మధున తదితరులు పాల్గొనడం జరిగింది



# మోదీకి జెలెన్స్కీ ఫోన్

**శాంతికి చొరవ చూపాలని వినతి**

**రష్యా చమురుపైనా చర్చ**

న్యూఢిల్లీ: ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సోమ వారం భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్లో మాట్లాడారు. ఉక్రెయిన్లోని నగరాలు, గ్రామాలపై జరుగుతున్న రష్యా సైన్యం దాడుల గురించి వివరించారు. కాల్పుల విరమణకు రష్యా సిద్ధంగా లేనట్లు కనిపిస్తోందని అన్నారు. ఉక్రెయిన్%-%రష్యా మధ్య శాంతికి చొరవ చూపాలని మోదీకి విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ సమావేశం సందర్భంగా వ్యక్తిగతం భేటీ కావాలని జెలెన్స్కీ, మోదీ నిర్ణయించుకున్నారు. నరేంద్ర మోదీతో సంభాషణ అనంతరం జెలెన్స్కీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. భారత్, ఉక్రెయిన్ మధ్య ద్వైపాకిక్ష సహకా రంతోపాటు దౌత్య సంబంధాల్లో పురోగతిపై చర్చించామని తెలిపారు. ఉక్రెయిన్%-%రష్యా మధ్య ఘర్షణకు తెరప డాలని, సాధ్యమైనంత త్వరగా శాంతి నెలకొనాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. అందుకు భారత్ సహకారం అవసరమని పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్కు అన్నివిధాలుగా అండగా నిలుస్తున్నందుకు ప్రధాని మోదీకి జెలెన్స్కీ కృతజ్ఞతలు తెలియజేశారు. మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొ ద్దంటూ భారత్కు అమెరికా చేసిన హెచ్చరికల అంశం కూడా జెలెన్స్కీ, మోదీ మధ్య చర్చకు వచ్చింది. భారత్ చెల్లిస్తున్న డబ్బులతో రష్యా సైన్యం తమపై దాడులు చేస్తోందని జెలెన్స్కీ పేర్కొన్నారు. అందుకే రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మోదీ సైతం 'ఎక్స్'లో ప్రతిస్పందించారు. ఉక్రెయిన్%-% రష్యా మధ్య శాంతికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టంచేశారు. ఉక్రెయిన్తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామన్నారు.

# మరో 476 రాజకీయ పార్టీల రద్దు : ఈసీ నిర్ణయం

న్యూఢిల్లీ: చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లఘించే రాజకీయ పార్టీలపై చర్యల్లో భాగంగా దేశ వ్యాప్తంగా మరో 476 రాజకీయ పార్టీల గుర్తింపు రద్దు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. వీటిలో తెలుగు రాష్ట్రాల్లోని మరో 26 పార్టీలు కూడా ఉన్నాయి. తొలి జాబితాలో 334పార్టీలను రద్దు చేసిన ఈసీ తాజాగా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల వారీగా రెండో జాబితాను సోమవారం విడుదల చేసింది. ఇందులో ఏపీలోని 17, తెలంగాణలోని 9 పార్టీలు ఉన్నాయని పేర్కొంది.

